క్లుప్తంగా

అల్లుకున్న పొదలతో ఆటంకం



రావిగూడెంలోని విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్‌కి అల్లుకుపోయిన పొదలు

అడ్డతీగల: విద్యుత్ లైన్లపై చిన్న చెట్టుకొమ్మ పడినా సరఫరా నిలిచిపోతుంది.అటువంటిది తుప్పలు, పొదలు అల్లుకుపోవడంతో నిరంతరం విద్యుత్ సరఫరాకు ఆటంకంగా మారింది. అడ్డతీగల మండలం రావిగూడెంలోని ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్, లైన్లకు విపరీతంగా తుప్పలు, వివిధ రకాల పొదలు అల్లుకుపోయాయి. నెలల తరబడి ఇదే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు చెబుతున్నారు. వీటి వల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోతుందంటున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు.

రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



రామాలయం నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

జి.మాడుగుల: మండలంలో గుర్రాయి గ్రామంలో రామాలయం నిర్మాణానికి గురువారం దొర దంపతులు, గ్రామ పెద్దలు పండితుల వేదమంత్రాల నడుమ భూమిపూజ నిర్వహించారు. గుర్రాయి గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఆలయ నిర్మాణానికి శ్రమదానం చేసేందుకు ముందుకు వచ్చారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు, ధర్మప్రసార జిల్లా ప్రముఖ్ అప్పలరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవోగా డాక్టర్ కిరణ్‌కుమార్



పాడేరు: ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవోగా గోమంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ గురువారం ఐటీడీఏలోని తన కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవోగా డాక్టర్ కిరణ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ ఉత్తర్వ్యులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ తనవంతు కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని డాక్టర్ కిరణ్‌కుమార్ చెప్పారు.

జోరుగా సాగు

వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

వరి, రాగులు, సామలు, కొర్రల పంటలపై దృష్టి

పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురు చూపులు

పెదబయలు: జిల్లాలో పల్లం వ్యవసాయ పంటల సాగు కంటే మెట్ట పంటల సాగు ఎక్కువ విస్తీర్ణంలో సాగు ఎక్కువగా జరుగుతోంది. కొండవాలు ప్రాంతాల్లో ఉన్న అటవీ భూమి, ఇతర పట్టా మెట్టు భూముల్లో పంట సాగు చేస్తున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో వరి సాగు సాగు కేవలం వర్షాధారంపై ఆధారపడి 80 శాతం ఖరీఫ్ వరి సాగు చేస్తున్నారు. మిగిలిన 20 శాతం మాత్రమే చెక్‌డ్యాంలు, కొండ గెడ్డలు ఇతర నీటి వనరుల నీటి సహాయంతో సాగు చేస్తున్నారు. మెట్ట పంటల సాగు కేవలం వర్షాధారంపై ఆధారపడి సాగు చేస్తున్నారు.

విస్తారంగా మెట్ట పంటల సాగు

పెదబయలు మండలంలోని ఇంజరి, గిన్నెలకోట, జామిగుడ,కుంతుర్ల,కిముడుపల్లి, పెదకోడాపల్లి, లక్ష్మీపేట, అడుగులపుట్టు, కొరవంగి, లింగేటి, బొంగరం, గుల్లేలు, పోయిపల్లి, గలగండ, గంపరాయి, సీతగుంట, సీకరి, వనభంగి, అరడకోట పంచాయతీల్లో మెట్ట పంటల సాగు ఎక్కువగా చేస్తున్నారు. ఇటీవల వర్షాలు ఎక్కువగా కురిసి,



విత్తనాలు చల్లుతున్న రైతు

పగటి పూట ఎండలు కాస్తుండడంతో రాగులు(చోడి), సామలు, కొర్రలు సాగు చేస్తున్నారు. సాగుకు సంబంధించి రైతులు ఎక్కువగా దుక్కి దెన్ను పద్ధతిలో దున్నిన తరువాత విత్తనాలు చల్లిన తరువాత పశువుల మందతో తొక్కిస్తున్నారు. ఈ వర్షాలకు విత్తనాలు మెలకెత్తిన తరువాత కలుపు మొక్కలను తొలగిస్తారు. సంప్రదాయ పద్ధతి ద్వారా సాగు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మాత్రమే చోడి పంటకు నారు పోసిన తరువాత పొలం సిద్ధం చేసి నాటు వేస్తారు. అయితే ప్రస్తుతం

వాతావరణం అనుకూలం

ఇటీవల అధికంగా వర్షాలు కురుస్తుండడంతో పాటు పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి ఎండ కాస్తుండడంతో మెట్ట పంటల సాగుకు వాతావరణం అనుకూలంగా మారింది. ప్రస్తుతం రాగులు, సామల సాగుకు విత్తనాలు చల్లుతున్నారు. ముసురు వర్షాలు పడితే సాగుకు ఇబ్బందిగా ఉంటుందని రైతులు ఎండలు కాస్తుండడంతోనే సాగులో నిమగ్నమయ్యారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏటా రైతు భరోసా ప్రభుత్వం అందించి ఆదుకుంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సహాయం అందించకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి వ్యవసాయ పనులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. రైతులు ఆర్థిక కష్టాలు పడుతున్నారు.



సాగుకు దున్నుతున్న గిరిజన రైతులు

ఎక్కువగా పొలం సిద్ధం చేసి విత్తనాలు చల్లే పద్ధతిలోనే సాగు చేస్తున్నారు.

విత్తనాలు చల్లే పద్ధతిలో సాగు

వర్షాలు పడి వాతావరణం అనుకూలంగా ఉండడంతో విత్తనాలు చల్లే పద్ధతిలో సాగు చేయడం జరుగుతుంది.గత రెండు నెలల పాటు వర్షాలు పడి ప్రస్తుతం వర్షం తగ్గి పొడి వాతావరణం ఉంది. అలాగే యంత్రాలు కాకుండా పాత పద్ధతిలోనే సాగు చేయడం జరుగుతుంది. అయితే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెట్టుబడి సహాయం సకాలంలో అందించింది. దీంతో రైతులకు ఎంతగానో ఆర్థిక భరోసా ఉండేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా రైతులకు పెట్టుబడి సాయం అందించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవసాయంపై , రైతుల జీవితాలపై కనీసం స్పందించడం లేదని పలువురు చెబుతున్నారు. రైతులు అప్పులు చేసి వ్యవసాయ పనులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది.

రైతులకు సూచనలు, సలహాలు



మెట్ట పంటల సాగులో రైతులు నిమగ్నమై ఉన్నారు. ప్రస్తుత వాతావరణం అనూకూలంగా ఉంది. వేసవిలో కూడ ఎక్కువగా వర్షాలు కురువడంతో దుక్కులు దున్నిన రైతులు సకాలంలో రాగులు, సామలు, కొర్రల సాగు చేస్తున్నారు. విత్తనాలు చల్లే పద్ధతిలో సాగు చేస్తే దిగుబడి తక్కువగా వస్తుంది. నారు వేసి తీసి నాట్లు వేసే పద్ధతిలో సాగు చేస్తేనే అధిక దిగుబడి వస్తుందని రైతులను అవగాహన కల్పించినా పాత పద్ధతిలోనే రైతులు సాగు చేస్తున్నారు. కలుపు నివారణ బాగా చేస్తే దిగుబడి బాగుంటుంది. రైతలకు సూచనలు సలహాలిస్తున్నారు. విత్తు సమయంలో రైతులు ఎండిన పశువులు గెత్తం పలుచగా చల్లిన తరువాత కలియ దున్ని విత్తనాలు చల్లడంతో పంట దిగుబడి బాగుంటుంది. – శ్రీనివాస్, ఏవో, పెదబయలు

మిడ్డే మీల్స్ నిర్వాహకులకు సూచనలు



సూచనలిస్తున్న డీపీసీ రమణ, ఎంఈవో బాబూరావుపడాల్

జి.మాడుగుల: మండలంలో పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. డీఈవో కార్యాలయం నుంచి వచ్చిన డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ (డీపీసీ) రమణ, ఎంఈవో చిట్టపులి బాబూరావు పడాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వారు వివరించారు. జూన్ 12 నాటికి పాఠశాలల ప్రారంభం కానున్నాయని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. మిడ్డే మీల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

1.5 టన్నుల జనుము విత్తనాల సరఫరా



ఏవో చక్రధర్

రాజవొమ్మంగి: మండలానికి 1.5 టన్నుల జనుము (గ్రీన్ మెన్యూర్ /పచ్చిరొట్ట) విత్తనాలు సరఫరా అయినట్టు మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. వీటి ధర కిలో రూ.12 కాగా పది కిలోల కిట్ రూ.120గా పేర్కొన్నారు. మండలంలోని ప్రతి రైతు సేవాకేంద్రం/ సచివాలయంలో రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కొయ్యూరు: బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ గురువారం బాసటగా నిలిచింది. ఆపదలో ఉన్న దవళ భాగ్యశ్రీ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసింది. మండలంలోని చిట్టింపాడు పంచాయతీ గోవపరంకు చెందిన దవళ భాగ్యశ్రీ(10) సికిల్‌సెల్ ఎనిమియాతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. కొద్ది రోజుల కిందట ఆమె చెల్లి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో సికిల్‌సెల్‌తో మరణించింది. దీంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. ఈ విషయాన్ని గ్రామస్తుడు పెట్ల గాంధీ ద్వారా తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి మల్లేశ్ తమ సంస్థ సభ్యులతో కలిసి రూ.10వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. ధైర్యంగా ఉండాలని, అవసరమైతే మరింత సాయం చేస్తామని చెప్పారు. సభ్యులు హరిదేవ్, లక్ష్మణ్‌కుమార్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను కష్టపెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



అడుగులపుట్టులో రేషన్‌కార్డులదారుల కష్టాలను తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెదబయలు: గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేస్తే నేడు కూటమి ప్రభుత్వం ప్రజలను కష్టపెట్టడమే లక్ష్యంగా పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు, అరకు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సండడి కొండబాబు అన్నారు. మండలంలోని అడుగులపుట్టులో వారు గురువారం సందర్శించారు. డీఆర్ డిపోల్లో సరకులు తీసుకోవడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. గత జగన్ ప్రభుత్వం ఇంటింటా బియ్యం, నిత్యవసరాలను ప్రత్యేక వాహనాల్లో తరలించి అందిస్తే మంచిని ఓర్వలేక ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి డిపోలకు వచ్చి తీసుకోవాలని ప్రకటించింది. దీంతో సుదూరం నుంచి రేషన్ తీసుకునేందుకు వస్తున్న గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అడుగులపుట్టు పంచాయతీ లకేయిపుట్టు, జంగంపుట్టు, అల్లంపుట్టు , సిందిపుట్టు, వడేద్దపుట్టు, వడ్డేకోడాపుట్టు గ్రామాల నుంచి అడుగులపుట్టు డిపోకు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉందని డిపోలో తీసుకున్న 30 కిలోల బియ్యంను రూ. 20లకే గాను, గ్రామం నుంచి డిపోకు రెండు వైపులా ఆటో చార్జి ఒకరికి రూ. 40 చొప్పున డిపోకు వచ్చి బియ్యం తీసుకుని వెళ్లేందుకు ఒక్కో లబ్ధిదారుడికి రూ. 60 ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటా బియ్యం నిత్యవసరాలు తెచ్చి ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు రవాణా చార్జీల అదనపు భారం ఉండేది కాదన్నారు. వృద్ధులు రేషన్ కోసం సుదూరంలో ఉన్న డిపోలకు వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్డులో బియ్యం ప్రతీ నెల తీసుకోవాలంటే రూ. 60 నుంచి రూ.100 అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఇలాంటి కష్ట సాధింపు చర్యలు తగదన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఒక్క మంచి పని చేసిన దాఖలాలు లేవన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, నాయకులు జోగారావు, సిద్దేశ్వరరావు, అన్నపూర్ణ, కార్డు దారులు తదితరులు పాల్గొన్నారు.

10న మండల సమావేశం

ఎటపాక: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల10న నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ గురువారం తెలిపారు. ఎంపీపీ కాక కామేశ్వరి అధ్యక్షతన బుధవారం ఉదయం 10.30 గంటలకు సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని ప్రజాప్రతినిధులు రావాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అభివృద్ధిపై అధికారులు తగు ప్రణాళికలతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

రోడ్డు పనులకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న సర్పంచ్ సంతోష్ కుమార్

వి.ఆర్.పురం: వి.ఆర్.పురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు సర్పంచ్ పులి సంతోష్ కుమార్ గురువారం భూమి పూజ చేశారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మత్స్యలింగం జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే మత్స్యలింగానికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు

అరకులోయటౌన్/ముంచంగిపుట్టు/పెదబయలు: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ, ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో జరిగిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అరకులోయలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు అందించి, స్వీట్స్ తినిపించారు. అరకులోయలో జరిగిన వేడుకలో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి, నాయకులు అశోక్, విజయకుమార్, ప్రకాష్, సంపత్ కుమార్, నరసింహమూర్తి, కుమార్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో జరిగిన వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, సర్పంచులు రమేష్, పార్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మీ, నాయకులు మూర్తి, జగబంధు, రాంప్రసాద్, దాసు, సాధురాం, తిరుపతి, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పెదబయలులో జరిగిన వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు, నాయకులు కొండబాబు, విష్ణుమూర్తి, కృష్ణారావు, జోగారావు, అన్నపూర్ణ, సిద్దేశ్వరరావు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డులకు గిరిజన విద్యార్థుల ఎంపిక

కూనవరం: ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుకు కూనవరం, అడ్డతీగల మండలాలకు చెందిన విద్యార్థులకు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి వడ్లపాటి ఉదయ కుమార్ ఇటీవల జరిగిన పరీక్షల్లో 1000 మార్కులకు 966 మార్కులు , రాచమళ్ల హదస్సా 1000 మార్కులకు 852 సాధించి ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ సిద్దా శ్రీరామచంద్రమూర్తి చెప్పారు. అడ్డతీగల మండలం అనూప్ ఒకేషనల్ కళాశాలకు చెందిన చింతూరు మండలం ముకుమూరు గ్రామానికి చెందిన ప్రవర్ధిని ఇటీవల జరిగిన పరీక్షల్లో 1000 మార్కులకు 927 మార్కులు సాధించి అవార్డుకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఆశీర్వాదం చెప్పారు. ఆయా విద్యార్థులు ఈనెల 9న పాడేరులో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రభుత్వం ప్రతిభ అవార్డుకి ప్రకటించిన రూ.20 వేలు నగదు ప్రోత్సాహం, బంగారు పతకం, అవార్డు అందుకోనున్నట్టు ప్రిన్సిపాళ్లు తెలిపారు. ప్రతిభ అవార్డుక ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.



వడ్లమూడి ఉదయ కుమార్



రాచమల్లి హదస్సా



ప్రవర్ధిని

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

- ఘనంగా పర్యావరణ దినోత్సవం
- వాడవాడలా అవగాహన ర్యాలీలు
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు



అరకులోని డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు



పెదబయలులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



ముంచంగిపుట్టులో మొక్క నాటుతున్న ఎంపీపీ సీతమ్మ, ఫారెస్టు అధికారులు, నేతలు



ముసురుమిల్లి పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రజా ప్రతినిధులు, అటవీశాఖాధికారులు

అరకులోయటౌన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా విస్తృతంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.

పర్యావరణాన్ని నష్టం కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. మొక్కలను విరివిగా నాటి ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అడవుల పెంపకానికి అధిక ప్రాధ్యాతన నివ్వాలని కోరారు. అరకులోయ డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.భరత్‌కుమార్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో వై.విజయలక్ష్మి, అనితకుమారి, తహసీల్దార్ ప్రసాద్, అధ్యాపకులు లచ్చన్న, సురేష్, సోంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాల్మ, జెడ్పీటీసి కూడ బొంజుబాబు, ఎంపిడివో పూర్ణయ్య,తహసిల్దార్ రంగారావు , అటవీ విస్తరణ అధికారి ఎస్. సుజాత. స్థానిక సర్పంచ్ పలాసి మాధవరావు, ఎంపిటిసి బొంజుబాబు, అటవీశాఖాధికారులు కె.నీలకంఠం,జి అనూష, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ అరిసెల సీతమ్మ , వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, తహసీల్దార్ నర్సమ్మ, ఏపీవో వెంకటేశ్వరరావు, పిఆర్ఏఈ మురళికృష్ణ, అటవీ శాఖాధికారులు నారాయణ, రుక్మిణి, శ్రీను, రామారావు పాల్గొన్నారు.

పాడేరు : మండల వ్యాప్తంగా జరిగిన వేడుకలో ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఐటీడీఏ ఏపీఓ వెంకటేశ్వరరావు, ఎంపీపీ రత్నాలమ్మ, ఏఈఓ రూడి అప్పారావు , డీఎంహెచ్ఓ డాక్టర్ జమల్‌బాషా, సర్పంచ్ ఎల్.చిట్టమ్మ, అటవీశాఖాధికారి గంపరాయి ధనలక్ష్మి, సిబ్బంది ధర్మారావు, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో డేవిడ్‌రాజ్, తహసీల్దార్ రాజ్‌కుమార్ , సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, చిన్నారావు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, రత్నకుమారి, ఐసీడీఎస్ సీడీపీవో సువర్ణమ్మ, వెలుగు ఏపీఎం ఈశ్వర్‌బాబు నాయుడు, ఈవోపీఆర్డీ డేవిడ్, ఫారెస్టు అధికారులు పాత్రుడు, బాబూరావు, శ్రీనివాస్‌ప్రసాద్, దివ్య పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు , సర్పంచ్ సుభద్ర, ఉప సర్పంచ్ రాంబాబు, కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె దావీదు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన కార్యక్రమంలో డీఎఫ్‌వో వై వి నరసింహారావు, ఎంపిడీఓ శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీడీ లాలం సీతయ్య, ఏపీఎం శ్రీనివాసరావు.ఏపీవో రాజు, డీటీ చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన వేడుకలో కృష్ణాదేవిపేట రేంజర్ శ్రీనివాసరావు, సీడీపీవో విజయకుమారి, ,డీఆర్‌వో సత్యనారారయణ, గార్డు ఎరుకలమ్మ, సర్పంచ్ నూకాలమ్మ, మాజీ సర్పంచ్ భీమరాజు, వీఆర్‌వో రత్నం పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో డీఎఫ్‌వో రవీంద్రదాసు, ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మొక్కలను విరివిగా నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందిరి బాధ్యత అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, సబ్ డీఎఫ్‌వోలు టి.అనూష, జె.వి.సుబ్బారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అప్పారావు, నూకరాజు దొర, జీసీసీ డీఎం పార్వతీశ్వరరావు, ఎంఈవో–2 మల్లేశ్వరావు, వెలుగు ఏపీఎం షణ్ముఖరావు, నాయకులు తీగల ప్రభ, బుల్లియమ్మ, అర్జున, సిద్దూ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం, సర్పంచ్ కోసు రమేష్‌బాబు దొర, హెచ్ఎం ఆదివిష్ణు, వార్డెన్ విజయ, అటవీశాఖ అధికారులు వీరయ్య దొర, బాపిరాజు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన వేడుకలో డీఆర్వో రాజారావు, ఉపాధి హామీ ఏపీడీ శ్రీనివాసరావు, ఏపీవో అరవాలు, నాయకులు స్వప్నకుమారి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో రేంజర్ సత్యనారాయణమూర్తి , ఎంపీపీ కాక కామేశ్వరి, తహసీల్దార్ సుబ్బారావు,ఎంపీడిఓ ప్రేమ్‌సాగర్,సీఐ కన్నపరాజు, బీజేపీ నాయకులు సతీష్‌కుమార్‌నాయక్,సర్పంచ్ వెంకటేశ్వర్లు,సిబ్బంది తదితరులున్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో అటవీక్షేత్రాధికారి జి.ఉషారాణి , ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.



ఐనాడలో మొక్కలు నాటుతున్న అటవీశాఖాధికారి ధనలక్ష్మి తదితరులు

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన వేడుకలో ఫారెస్టు రేంజర్ కృష్ణ వంశీ, ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి స్థానిక సర్పంచ్ పునెం సరోజిని ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాస్ సీసీలు లింగారెడ్డి కళ్యాణ చక్రవర్తి నీలిరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గంగవరంలో మొక్క నాటుతున్న పీవో సింహాచలం, ఎమ్మెల్యే శిరీషా, డీఎఫ్‌వో రవీంద్రదాసు



అడ్డతీగలలో మొక్కలు నాటుతున్న అధికారులు



జి.మాడుగులలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో డేవిడ్‌రాజ్ తదితరులు



జీకే వీధిలో మొక్క నాటుతున్న ఎంపీపీ కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తదితరులు



కొయ్యూరులో మొక్క నాటుతున్న రేంజర్ శ్రీనివాసరావు, సీడీపీవో విజయకుమారి



చింతపల్లిలో మొక్క నాటుతున్న డీఎఫ్ఓ నరసింహారావు, జెడ్పీటీసి బాలయ్య



ఎటపాకలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, సీఐ కన్నపరాజు



రాజవొమ్మంగిలో మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు